# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

దినపత్రిక

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం, 08 డిసెంబర్ 2023 5 పేజీలు


## అమరవీరుల స్థూపం వద్ద స్మృతివనం ఏర్పాటుకు చర్యలు

**ఆదిలాబాదు,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో నిర్మించిన అమరవీరుల స్థూపం వద్ద స్మృతివనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం గ్రామ సభలో స్మృతివనం ఏర్పాటుకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు పలు ఆదేశాలు జరీ చేశారు. ఈ గ్రామసభలో డీఆర్డీఏ పిడి కిషన్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, ఐటిడిఎ డిడి దిలీప్ కుమార్, జడ్పీటీసీ పుష్పలత, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







## ముఖ్యమంత్రి ఆదేశాలతో కలెక్టర్ జోడేఘాట్ సందర్శన

**ఆసిఫాబాద్ ప్రతినిది7 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్ కొమురం భీమ్ నడయాడిన గడ్డ జోడేఘాట్ ను సందర్శించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిని తెలుసుకున్నారు. మంజూరైన ఇండ్లు పూర్తయిన ఇండ్లు ఇంకా కావాల్సిన ఇంల్లకు సంబంధించి పూర్తి సమాచారాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి సేకరించారు. ఈ సందర్భంగా జోడేఘాట్ లో విద్య రహదారులతో పాటు ఇతర మౌలిక వసతుల అవసరం నివేదిక రూపంలో తయారుచేసి పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.









## సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చేస్తాం

**- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ**

**మందమర్రి టౌన్, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా, ఆర్థిక దోపిడీ జరగకుండా చూస్తామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ అన్నారు. గురువారం మందమర్రి ఏరియా కేకే 5 గని పై ఏఐటీయూసీ అధ్వర్యంలో సింగరేణి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కారు సంఘాలు గెలవడం వలన కార్మికుల హక్కులను కాల రాశాయని అన్నారు. కార్మికుల ఇంక్రిమెంటులు జీత భత్యాలు లాభాల వాటాతో పాటు అనేక ఆర్థికపర హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసీ సంఘానిదని అన్నారు. ఈ ఎన్నికలలో గెలిచిన అనంతరం కార్మికులకు స్వంత ఇంటీ కల సాకారం కాబోతుందని తెలిపారు. పెర్క్స్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చేస్తామని, కార్మిక హక్కులను కాపాడుతూ, రానున్న రోజుల్లో నూతన బొగ్గు గనుల కోసం పోరాటం చేసి సాధిస్తామని అన్నారు. ఈ నెల 27వ తారికున జరిగే ఎన్నికలలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం, నిరంతరం కార్మికుల పక్షాన పోరాడే సంఘం ఏఐటీయూసీ నక్షత్రం(చుక్క) గుర్తు కు ఓటు వేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గాండ్ల సంపత్, పిట్ కార్యదర్శి దేవసాని సాంబయ్య, పిట్ నాయకులు సట్ల కొండయ్య, గుమ్మడి సంపత్, శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం జెట్టి మల్లయ్య, దాసరి జనార్ధన్, సీ రిలే నాయకుడు వెంకటస్వామి, కాసం సమ్మయ్య, కార్మికులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ గెలుపుతోనే సింగరేణి మనుగడ సాధ్యం

**-ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కోరిమి రాజ్ కుమార్**



**సింగరేణి ప్రతినిధి,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

అడ్రియాలా ప్రాజెక్ట్ ఏరియా పరిధిలోని ఏఎల్పి గనిలో గురువారం ఉదయం 7 గంటల షిఫ్ట్ లో ఏఎల్పి ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ గంగాధర్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కోరిమి రాజ్ కుమార్ , సెంట్రల్ సెక్రటరీలు ప్రకాష్ ,జుపాక రామచందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వీ రావు , ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో ఇప్పుడు ప్రతి కార్మికుడు అనుభవిస్తున్న హక్కులు ఏఐటియుసి పోరాటాల వల్లనే సాధ్యం అయ్యాయి అని గుర్తుచేసారు. ఇన్ని సంవత్సరాలు టీబీజీకేఎస్ నాయకులు యాజమాన్యంతో కుమ్మకు అయి లాభాలలో ఉన్న సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేశారని దుయ్యబాట్టారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులు ఈ నిరంకుశ పాలన నుండి విముక్తి కోసం ఏఐటీయూసీ ని గెలిపించాల్సిందిగా కోరారు. సింగరేణిలో ఏ హక్కులు సాధించాలన్న సింగరేణికి భవిష్యత్తు ఉండాలన్నా కార్మికులు తమ స్వాభిమానంతో ఉండాలన్న ఏఐటీయూసీని మన సింగరేణిలో గెలిపించుకోవాలి. ఏఎల్పిలో సూపర్వైజర్లకి , టెక్నీషియాన్ లకి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఓపెన్ కాస్ట్ లకి పంపించాలన్న, జనరల్ మజ్దూర్ లను ఓసీ కి పంపించాలన్న, ఏఎల్పి కార్మికులకు ప్రాజెక్టు అలవెన్స్ ఇప్పంచాలన్న ఏఐటీయూసీ గెలుపు తోనే సాధ్యం అవుతుంది కావున కార్మికులు ఈ ఎలక్షన్ లల్లో ఏఐటీయూసీ ని గెలిపించుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మర్థ కిరణ్ కుమార్, రాజేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, ఏ ఎల్ పి అడ్వైజర్ అమిత్ ఆలీ, ఏరియా కాంట్రాక్టు లేబర్ ఇంచార్జ్ బుర్ర తిరుపతి,సలీం, సురేష్, అనిల్, రియాజ్, జగదీష్, కుమార్ ,కార్మికులు పాల్గొన్నారు.

# జల్ జంగల్ జమీన్ పై పూర్తి హక్కులు కల్పించాలని

**-ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ విన్నపం**

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**

ఆదివాసులకు జల్ జంగల్ జమీన్ పై పూర్తి హక్కులు కల్పించాలని.ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ నూతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి కి ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.1981లో ఏప్రిల్ 20న జల్ జంగల్ జమీన్ కోసం భూమి బుక్తి విముక్తి కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం స్వయం పరిపాలన కోసం అదేవిధంగా పారెస్ట్ షావుకారులు దోపిడీ దౌర్జన్యాలు నశించాలని పోరాటం చేసి వీరమరణం పొందిన ఆదివాసీల అమరవీరుల స్థూపాన్ని అమరవీరుల స్మృతి వనంగా ఏర్పాటు చేస్తామని చెప్పడం,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు అదేవిధంగా ఆరోజు మరణించిన అమరవీరుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, అదేవిధంగా ఆదివాసులకు ఇప్పటికీ జల్ జంగల్ జమీన్ పై పూర్తి హక్కు కల్పించడం లేదు కాబట్టి ఆదివాసులకు జల్ జంగల్ జమీన్ పై పూర్తి హక్కులు కల్పించాలని కోరారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు చట్టాలు జీవోలు అన్నీ కూడా,ఉల్లంఘించబడుతున్నాయి, కావున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల చట్టాలు హక్కులు జీవోలు సంస్కృతి సాంప్రదాయాలు గౌరవించి వాటిని కాపాడి ఆదివాసీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికీ ఇంద్రవెల్లి అమరవీరులకు స్వేచ్ఛగా నివాళులు అర్పించలేని పరిస్థితి కనబడుతున్నది కావున ఇంద్రవెల్లి అమరవీరులకు స్వేచ్ఛగా నిర్భయంగా అమరవీరులకు నివాళులర్పించే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. గత పాలకులు ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను ఇంద్రవెల్లి అమరవీరులను గుర్తించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఒక్క ఇంద్రవెల్లి అమరవీరులే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలు తమ తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగబద్ధంగా పోరాడి అమరులై ఉన్నారు వారందరినీ కూడా గుర్తిస్తూ ఒక ప్రజాస్వామిక పాలనను అందించాలని కోరారు. ప్రజాస్వామిక పోరాటాలను గుర్తించాలని



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది అదే విధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు మండల జిల్లా కేంద్రాల్లో నివసిస్తూ అద్దె కట్టలేని పరిస్థితిలో ఉన్నారున్నారు,అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం కొమరం భీం కాలనీ సర్వేనెంబర్ 72/23 లో 1500 మంది ఆదివాసీలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు, గతంలో ఆదివాసులకు పట్టాలివ్వాలని నీటి సౌకర్యం విద్యా వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఉన్నతాధికారులకు అనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఆదివాసీలు ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు జానెడు జాగ కోసం ఆదివాసీలు పోరు బాట పట్టారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాల కోసం పట్టాల కోసం పాదయాత్ర చేస్తున్న ఆదివాసులను ఆర్మూర్ నుండి అర్ధరాత్రి దాడి చేసి అక్రమంగా అరెస్టు చేసి బస్సుల్లో నింపి అదిలాబాదుకు తీసుకువచ్చి వదిలేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివాసులపై సానుకూలంగా స్పందించి 72 బై 23 సర్వే నెంబర్లు నివసిస్తున్నటువంటి ఆదివాసీలందరికీ ఇంటి స్థలాలకు పట్టాలు నీటి సౌకర్యం విద్యా వైద్య సౌకర్యాలు కల్పించాలని,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుము దెబ్బ ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆదివాసీలు వారి హక్కుల కోసం పోరాటం చేస్తా ఉంటే వారిపై తెలంగాణ వ్యాప్తంలో కేసులు నమోదు చేయడం జరిగింది ఆక్రమ కేసులన్నీ నేడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కోరారు.ఈ సమావేశంలో,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్,జిల్లా ప్రచార కార్యదర్శి వేట్టీ మనోజ్,ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక,మావల మండల అధ్యక్షులు ఆత్రం గణపతి,ఆదివాసి సీనియర్ నాయకులు ఆత్రం భుజంగ,ఆదివాసి జిల్లా నాయకులు గోడం జంగుబాయి,ఆదివాసి నాయకులు కొముర గోవిందరావు, ఆదివాసీలు పాల్గొన్నారు

# మాజీ మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలుపొందిన అనిల్ జాదవ్ గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి జోగు రామన్నను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.శాలువతో ఘనంగా సత్కరించి పలు విషయాలు పై చర్చించారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి పదవికి రాజీనామా

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్.**

నేరడిగొండ మండల జడ్పిటిసి పదవికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అందజేశారు.అనంతరం అనిల్ జాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ ఆయనను శాలువా పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల ఎంపిపి రాథోడ్ సజన్ ఇచ్చోడ ఎంపిపి ప్రితం రెడ్డి ఇచ్చోడ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుతో నష్టపోయిన

# రైతాంగాన్ని ఆదుకోవాలి

**-ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, జిల్లా కార్యదర్శి చిలుక దేవిదాస్ డిమాండ్**

**అదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**

తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని.ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం,జిల్లా కార్యదర్శి చిలుక దేవిదాస్ డిమాండ్ చేసారు.గురువారం జిల్లా కేంద్రంలో రైతు సంఘం కార్యాలయంలో జిల్లా నాయకులతో కలిసి నిర్వహించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి తుపాను ప్రభావం కారణంగా అదిలాబాద్ జిల్లా రైతులు పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఇలాంటి వర్షాల కారణంగా కొన్ని వేల ఎకరాల పంట ముఖ్యంగా పత్తి , కంది, సోయా ,అనేక రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు కన్నీరు కారుస్తూ పంటల సాగుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తుపాను ప్రభావం కారణంగా నష్ట పోయిన రైతులకు గుర్తించి సర్వే నిర్వహించి పత్తి క్వింటాలకు 20 వేలు, కందికి 10 వేలు, సోయకి 10 వెలు, రూపాయిలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వరంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలోజిల్లా కౌన్సిల్ సభ్యులు బెజ్జంకి నర్సింగ్, గణపతి ,సంతోష్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహలింగి గ్రామాన్ని సందర్శించిన డిపిఓ



**తానూరు,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

తానురు మండలంలోని మహలింగి గ్రామంలో గల నర్సరీ మరియు పల్లె ప్రకృతివనాన్ని గురువారం రోజున నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను మరియు నర్సరీలోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోహన్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**భైంసా,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గురువారం ఎ.రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చుతూ , మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలనను అంతమొంది ప్రజారంజక పాలన ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఖిలేష్ పటేల్, ఓం ప్రకాష్ లడ్డ,శంకర్ చంద్రే, అహ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కైలాష్ టేకడి నర్మదేశ్వర ఆలయన్ని దర్శించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

కార్తీక మాస శుభ సందర్భంగా అదిలాబాద్ జిల్లా భోథ్ నియోజక వర్గంలో శికర్ కైలాష్ టేకడి (పోచంపల్లి) గ్రామంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయమైన నర్మదేశ్వర ఆలయంలోని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి,లంభోజి స్వామీ వారిచే తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సంద్భంగా ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో, రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాసర జెడ్పీటీసీ రమేష్ ,భైంసా జెడ్పీటీసీ సోలంకి భీమ్ రావ్,కుంటాల ఎంపీపీ గజ్జరం,మాజీ ఎంపీపీ రమణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్,మాజీ జెడ్పటీసీ పండిత్ రావ్, వెంగల్ రావ్, మాజీ జిల్ల సర్పంచ్ చక్రధర్ పటేల్, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ మండల ప్రింట్ ,ఎలక్ట్రాన్ మీడియా ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యేకు సన్మానం



**ముధోల్ ,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన పవర్ రామారావు పటేల్ ను ముధోల్ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ప్రింట్ అయిన ఎలక్ట్రాన్ మీడియా గౌరవ అధ్యక్షులు మురళి గౌడ్ మరియు పాత్రికేయులు తిరుపతి గౌడ్, పవన్, నాగేష్, మల్లేష్, రాహుల్, శరత్ గైక్వాడ్, విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ , ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో

### పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ శిక్షణ మరియు ఉచిత హిమోగ్లోబిన్ పరీక్షలు



**భైంసా,,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల EMT(Emergency Medical Technician)) శిక్షకులు గణేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరైనా గుండెపోటుతో బాధపడుతున్నట్లయితే తక్షణమే సిపిఆర్ ద్వారా ఆ వ్యక్తిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చునని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య భారతి రాష్ట్ర సభ్యులు డాక్టర్ ముప్పం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండే ఆరోగ్య అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. అంతేగాకుండా అల్ప ఆయుష్షు మరణాలకు కారణాలైన గుండె ,మధుమేహం వంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధులైన బిపి,షుగర్, ఊబకాయం వంటి జబ్బులు రాకుండా విద్యార్థి దశ నుండి జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సిపిఆర్ శిక్షణను నేర్చుకున్నారు. అంతేకాకుండా గురుకృపా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు హిమగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి వారికి హిమోగ్లోబిన్ శాతాన్ని తెలియజేశారు. అనంతరం శరీరంలో హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందడానికి తీసుకోవలసిన పోషకాహారం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ప్రత్యేక అధికారి జ్యోతి, ఏఎన్ఎం శ్రీదేవి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు,




గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు అల్లకొండ నరేష్ గౌడ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం

**ముధోల్,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నుకోబడ్డ పవర్ రామారావు పటేల్ ను భైంసా డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ యు.కాశీనాథ్,డాక్టర్ విజయ్ ఆనంద్, డాక్టర్ అనిల్ జాదవ్, డాక్టర్ ముత్యం రెడ్డి, డాక్టర్ మనోజ్, ముధోల్ వైద్యులు డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం,08 డిసెంబర్ 2023

# పార్టీ మారిన మున్సిపల్ బీఆర్ఎస్ చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్

**బెల్లంపల్లి డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బెల్లంపల్లి బీఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఆమెకు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి చెలరేగింది. శ్వేత శ్రీధర్ కాంగ్రెస్ పార్టీలో రావడం తమకు ఇష్టం లేదని బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య అన్నారు. గతంలో చేసిన పొరపాట్లను కప్పిపుచ్చుకోవడానికి. పార్టీ మారిందని తమకు బీఆర్ఎస్ నుండి అవినీతికి పాల్పడిన ఏ నాయకుడు మాకు అవసరం లేదని వారి అన్యాయాలను కప్పిపుచ్చుకోవడానికి కండువాలు మారుస్తున్న నాయకులు మాకు



అవసరం లేదని మేము ఎవరిని తీసుకోమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కాంపెల్లి ఉదయ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్పర్సన్ శ్వేతను కాంగ్రెస్ పార్టీలోకి చేర్పించడం తాను చేసిన పొరపాటని, కాంగ్రెస్ కార్య కర్తలు క్షమించాలని లీగల్ సెల్ వైస్ చైర్మన్ కాంపల్లి ఉదయ్ కోరారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వినోద్ మాట్లాడి చేసిన తప్పును సరిదిద్దుకుంటానని పేర్కొన్నారు. ఇకముందు నియోజకవర్గంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అందరం కలిసికట్టుగా పనిచేసే బెల్లంపల్లిని అభివృద్ధి పథంలో నడుపుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నాగోభాను దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తల్లిదండ్రులు



**ఇంద్రవెల్లి సూర్య మేజర్ న్యూస్,**

ఆదివాసుల ఆరాధ్య దైవం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోబాను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తల్లి తండ్రులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు, మెస్రం వంశీయులు వారిని శాలువాతో సత్కరించారు. తదనంతరం కేస్లాపూర్ గ్రామ సర్పంచ్ మెస్రం రేణుక నాగనాథ్ నివాసంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తల్లిదండ్రులకు సంస్కృతి, సంప్రదాయం ప్రకారం కొత్త బట్టలు పెట్టారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమనికి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు





**ఖానాపూర్ డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా కొలువుదీరిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు లో భాగంగా హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు బయల్దేరి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందని, 6 గ్యారెంటీ లు సఫలంగా అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం,కౌన్సిలర్ లు షబ్బీర్ పాషా, అమనుల్లా ఖాన్,నాయకులు సలీం ఖాన్ రాజునాయక్,జంగిలి శంకర్,కంటం రవి,సాగర్,రాజేందర్, కొండ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో మునిగి యువకుని మృతి

**బాసర,డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్.**

బాసర మండల కేంద్రంలోని గోదావరి నదిలో ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసు వారి వివరాల ప్రకారం మేడ్చల్కు చెందిన యువకుడు తన స్నేహితులతో కలిసి సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చారు.దర్శనానికి ముందు గోదావరి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి గోదావరి నదిలో మునిగి చనిపోయాడు.అనంతరం గజఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రగతి భవన్ కి జ్యోతిరావు పూలే ప్రజాభవన్గా పేరు పెట్టడం హర్షనీయం

### -మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ పేరును మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా మారుస్తున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మాలి మహా సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రగతి భవన్ కు ఈ పేరు పెట్టడం సార్థకత చేకూరిందని,రాబోయే రోజుల్లో జ్యోతిరావు పూలే వారసులైన మాలి కులస్తులకు ఈ రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని ఇకనైనా ప్రభుత్వాలు గుర్తించి పూలే వారసుల సామాజిక సమస్య పై స్పందించి వెంటనే మాలిలకు ఎస్టీల హోదా కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలని అన్నారు.

# శీతకాలం లోపు కార్మికులకు గరం కోట్లు వచ్చేనా ?

**మందమర్రి టౌన్, డిసెంబర్ 07, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికులకు చలి కాలంలో అందించే గరం కోట్లు ఎందుకు ఇవ్వడం లేదని సీఐటియు నాయకులు అల్లి రాజేందర్ ప్రశ్నించారు. గురువారం కాసిపేట గనిపై కార్మికులను ట్రామర్,



హలర్ డ్రైవర్ కార్మికులను కలిసి మాట్లాడుతూ యాజమాన్యానికి వాహన హెల్మెట్ పై ఉన్న శ్రద్ధ గరం కోట్లపై లేదనీ, వ్యక్తిగత రక్షణ బాధ్యత అంటూ హెల్మెట్ పెట్టుకొని డ్యూటీకీ రావాలని నిబంధన విధించి, రక్షణ కవచం లేని పక్షంలో ఫోటోలు తీసి, హెచ్చరిక ఉత్తరం ఇవ్వడం వంటివి చేసే యాజమాన్యం తన బాధ్యతగా కార్మికులకు చలికాలంలో ఇచ్చే గరం కోట్లపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదని ప్రశ్నించారు. యాజమాన్యానికి అనుకూలంగా ఉండి రక్షణ, మైన్స్ కమిటీలలో ప్రశ్నించని టీబీజీకేఎస్, ఏఐటియుసి వంటి సంఘాలు ఉండడం వల్లనే నేడు యాజమాన్యం కార్మికులకు ఇచ్చే గరం కోట్లు, బూట్లు సమయానికి ఇవ్వడం లేదని అన్నారు. కార్మికుల సమస్యలపై నిజాయితీగా పోరాడే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ దెబ్బటి. తిరుపతి, ఆర్గనైజర్ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని....

# సేవలందించిన వ్యక్తులు గాని, సంస్థలకు రాష్ట్రీయ సన్మానాలు

### -జిల్లా సంక్షేమాధికారి

**ఆదిలాబాదు,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికలాంగులకు సేవలందించిన వ్యక్తులు గాని, సంస్థలు గాని ఉన్నచో వారికి రాష్ట్రీయ సన్మానాలు 2023 సంవత్సరం గాను చేయనున్నారు, అనగా ఉత్తమ ఉద్యోగస్తులు, ఉత్తమ స్వయం ఉపాధి గలవారు, ఉత్తమ వ్యక్తిగత సామాజిక సేవలు అందించిన వారు, ఉత్తమ క్రీడాకారులు ఉత్తమ సంస్థలు %ఽ% స్వచ్ఛంద సంస్థలు, ఉత్తమ ఉద్యోగమూలు కల్పించిన వారు, ఉత్తమ సౌకర్యములు కల్పించిన వారు, మరియు ఉత్తమ సంస్కృతిక నైపుణ్యం గలవారు,ఆసక్తి మరియు అర్హత గలవారు తేదీ 10.12.23లోగా దరఖాస్తు ఆన్లైన్ లింక్ https://forms.gle/xhYL9pxhKADzHvtp9 ద్వారా పంపాలి మిగతా వివరాలకు వెబ్సైట్- wdsc.telangana.gov.in లో చూడగలరు లేదా కలెక్టరేట్ లోని వికలాంగుల సంక్షేమ శాఖ ని సంప్రదించగలరు.

# కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా ఆస్పిరేషన్ జిల్లాగా నిర్మల్ జిల్లాలోని పెంబి మండలం



**ఆనిర్మల్ ప్రతినిధి,డిసెంబర్ 07,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా ఆస్పిరేషన్ జిల్లాగా నిర్మల్ జిల్లా పెంబి మండలం ను గుర్తించడం జరిగిందని, పెంబి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి టాప్ ర్యాంక్ సాధించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మినీ సమావేశం మందిరములో ఆయా శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటచేసి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్య, వైద్యం, ఐసిడిఎస్ ఆరోగ్యపోషణ, చదువు, వ్యవసాయం నీటి వనరులు ఆర్థిక చేరిక, నైపుణ్యాభివృద్ధి, రహదారి త్రాగునీరు గ్రామీణ విద్యుదీకరణ వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల తో సహా ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిన నీతి అయోగ్ కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులు పెంబీ మండలం అభివృద్ధికి కృషి చేయాలని, జిల్లా ప్రణాళిక యొక్క సూత్రీకరణ నీతి ఆయోగ్ జిల్లా ప్రణాళికలను రూపొందించి టాప్ ర్యాంక్ ను సాధించాలని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**నేరడిగొండ సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవ సందర్భంగా గురువారం మండల పార్టీ శ్రేణులు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలు తినిపించుకొని వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను అమలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా పాలన అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంత్ ,బోథ్ బ్లాక్ ప్రెసిడెంట్ అల్లూరి ప్రఫుల్ చందర్,నేరడిగొండ మండల మైనార్టీ చైర్మన్ వకీల్ బోథ్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ బద్దం పోతారెడ్డి,మండల యూత్ ప్రెసిడెంట్ ఈర్ల శ్రీకాంత్, జనర్దన్ సుభాష్, మధుకర్,కపిల్, బుక రాములు,రాములు, శంకర్,సంజీవ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వారి ఖాదీ మేళా

**మందమర్రి టౌన్, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

కిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సింగరేణి యాజమాన్యం అనుమతితో వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వారు ఖాదీ మేళా నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 4 నుండి 12 వ తారీకు వరకు సీఈఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్న ఖాదీ మేళా లో సింగరేణి ఉద్యోగస్తులకు ఇరవై వేల వరకు కొనుగోలుపై ఉద్దేర అవకాశం కల్పిస్తున్నామని, కార్మికులు వీటిని కొనుగోలు చేసినట్లైతే 5 కిస్తులలో జీతంలో మినహాయించుకునే వెసులు బాటు కల్పించామని తెలిపారు. ఖాదీ వస్త్రాలపై 30%, ఖాదీ పోలిపై 30%, పొందూర్ ఖాదీ 20%, కోసా సిల్కు ఉలన్ వస్త్రాలపై 20% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. వీరి వద్ద అన్ని రకాల ఖాదీ వస్త్రములు, టవల్స్, చెద్దర్లు, కలంకారి, బెడ్ షీట్లు, లుంగీలు, స్టార్ కార్పెట్స్, సమ్మర్ కూల్ మసలీన్ ఖాదీ, సీల్కు షర్టింగ్, టస్సర్, పాలిస్టర్ ఖాదీ, గ్రామోద్యోగ వస్తువులు స్వచ్ఛమైన తేనే, కుటీర్ సోప్స్, అగరవత్తులు, జీవశక్తి టానిక్, స్టేవియా పౌడర్, షుగర్ స్థాయి తగ్గుటకు మందులు లభిస్థాయిని తెలిపారు. వేలాది నిరుపేద చేతి వృత్తి కుటుంబాలకు పని కల్పించేందుకు ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

## నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకుగా తిర్యాని ఎంపిక

**ఆసిఫాబాద్ ప్రతినిది 7 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నీతి అయోగ్ ఆస్పిరేషన్ కు సంబంధించి దేశంలో 500 బ్లాక్లలో తిర్యాని ఉత్తమ బ్లాక్ గా ఎంపికైందని జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్య, వైద్యం, ఐసిడిఎస్ ప్రాజెక్టు చిన్నపిల్లలకు పోషకాహారం అందించడం, వ్యవసాయ, నీటి వసతి, నైపుణ్యత, వ్యవసాయ నీటి నిర్వహణ, నిర్మాణాలు లాంటి 9 అంశాలపై గతంలో ఎంపికైన బ్లాక్ లలో ప్రభుత్వం సర్వే నిర్వహించిందన్నారు దీనిలో భాగంగా 500 బ్లాక్లలో తిర్యాని ఉత్తమ బ్లాక్ గా నిలిచిందని దీనికి కృషిచేసిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ బ్లాకుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.



## సిమద్యం మత్తులో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**నేరడిగొండ సూర్య మేజర్ న్యూస్,**

మద్యం తాగిన మైకంలో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శంకరపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరాపూర్,గ్రామానికి చెందిన జాదవ్ శేఖర్ 26 కట్టెకోత కూలి పని చేసుకొని మద్యం సేవించి భార్యతో రోజు గొడవ పడేవాడు,అట్టి క్రమంలో బుధవారం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు, రాత్రి సమయంలో భార్యను ఇంటి నుంచి వెళ్లగొట్టి ఇంట్లో ఎవరు సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు,ఉదయం భార్య ఇంటికెల్లి చూడగా ఇంట్లో ఫ్యాన్ కు వేలాడుతున్న భర్తను చూసి కేకలు వేస్తూ ఇంటి చుట్టూ పక్కల వారికి సమాచారం అందించింది. వెంటనే గ్రామస్తులు అక్కడి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న,పోలీసులు విచారణ చేపట్టారు. అనంతరం భార్య ప్రీతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న, వెల్లడించారు.

## నెంబర్ లేని వాహనాలపై

# జర నజర్ వేయారా...?

### -ప్రమాదాలు జరిగితే పట్టుకునేదెట్లా...?

### -అతి వేగంతో పరుగులు పెడుతున్న వైనం

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పలు నెంబర్ లేని వాహానాలు విచ్చల విడిగా తిరుగుతున్నప్పటికి పోలీసులు పట్టించుకున్న దాఖాలాలు లేవని ప్రజలు పేర్కొంటున్నారు. పలు నెంబర్ లేని వాహానాల పై యువకుల విచ్చల విడిగా తిరుగడమే కాకుండా అతి వేగంతో వాహానాలను నడుపుతూ దారిలో ప్రయాణించేవారికి చుక్కలు చూపుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాల బారిన పడే అవకాలు ఎంతో గానో ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసులకు ఫైన్ల పై ఉన్న శ్రద్ధ ఇలాంటి వాహానాలను నియంత్రించడంలో అంతర్యం అంతు పట్టడడంలేనదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి నెంబర్స్ లేకుండా తిరుగుతున్న వాహానాలను నియంత్రించాలని వాహణాదారులతో పాటు ప్రజలు కోరుతున్నారు. ప్రజల కోరికను ట్రాఫిక్ పోలీసులు ఏమేరకు నెరవేరుస్తారో వేచి చూడాల్సిందే..!

